Sat, February 21, 2015

ఈనాడు వసుంధర

# కళలకు కార్పొరేట్ హంగులు

- మయూర



పదేళ్ల క్రితం హైదరాబాద్‌లోని ఐఎస్‌బీలో ఎంబీఏ చేశాను. తర్వాత ఐరాస ఆధ్వర్యంలోని యూఎన్‌డీపీ కార్యక్రమం తరపున జాతీయ పర్యటక శాఖతో కలిసి 'ఇండోజెనస్ టూరిజం ప్రాజెక్టు'ని నిర్వహించాను. ఇందులో భాగంలో మనదేశంలో 20 రాష్ట్రాల్లోని 36 గ్రామాల కళాకారులతో కలిసి పనిచేశాను. ఆ ప్రాజెక్టులో పోచంపల్లి, శ్రీకాళహస్తి గ్రామాలూ ఉన్నాయి. ఆ ప్రాజెక్టుని రెండేళ్లపాటూ నిర్వహించిన తర్వాత ఐఎస్‌బీలో సామాజిక వ్యాపారవేత్తలని తయారుచేసే అప్లైడ్ లెర్నింగ్ కార్యక్రమానికి అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశాను. అలా మనదేశంలో కళాకారుల నైపుణ్యాలూ వారి స్థితిగతుల గురించి నాకో స్పష్టమైన అవగాహన వచ్చింది. సంప్రదాయ విధానాలు పాటిస్తున్న కళాకారులకు కార్పొరేట్ ప్రపంచపు హంగులు అద్దితే మరుగున పడుతున్న చేతివృత్తులకు ఆదరణ కల్పించవచ్చనే ఆలోచన వచ్చింది. ఈ ఆలోచనకు నాబార్డ్ ఎస్ఎస్ఈ (సాల్వైడ్ సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్) ఫెలోషిప్ అందించింది. పదిలక్షల రూపాయల ఫండింగ్, మరికొంత సొమ్ముని రుణంగా ఇచ్చింది. ప్రస్తుతం నేను తొమ్మిది రాష్ట్రాల కళాకారులకు సంబంధించిన చేనేత వస్తువుల బ్రాండింగ్, మార్కెటింగ్, అమ్మకపు సదుపాయాలు www.craftizen.org ద్వారా అందిస్తున్నా. కార్పొరేట్ సంస్థలతో ఒప్పందం చేసుకొని కళాకారులకు చేయూతనందిస్తున్నా. కార్పొరేట్ అవసరాలకు తగినట్టుగా ప్యాకింగ్ చేయడం డిజైన్లలో ఆధునిక పద్ధతుల్ని పాటించడం... లాంటి అంశాల్లో కళాకారులకు శిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం ఐఎస్‌బీతో సహా 25 బహుళజాతి సంస్థలకు మేం ఉత్పత్తుల్ని అందిస్తున్నాం.

- శ్రీసత్యవాణి